*Guest Lecture on*

**"మన భాష - మన శ్వాస"**

*(In view of International Mother Language Day)*

*19th February, 2019*

*Organized by: Department of Telugu*



**Dr. JV Chalapathi Rao, Lecturer, Dept. of Telugu, inviting the Guest**



**Talk by Dr. M. Rama Linga Swamy, Lecturer in Telugu, Nandi Awardee**



**Students listening the lecture**



**Felicitation to the Resource Person**

# Report

తెలుగు విభాగం ఫిబ్రవరి, 19న మాతృబాష దినోత్సవ వేడుకల సందర్భంగా అతిధి ప్రసంగాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి అతిధిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త డా.మీగడ రామలింగస్వామి తెలుగు భాషా గొప్పతనాన్ని ఈ విధంగా పేర్కొన్నారు. తెలుగు భాషకు, తెలుగు అక్షరాలకు ఎంతో విశిష్టత ఉందన్నారు. తిరుపతి వెంకట కవులు వంటి ఉద్దండులు తెలుగు భాషా సంస్కృతము కన్నా కష్టమైనదన్నారు. ఆంగ్ల భాషా వ్యామొహంతి పరుగులు తీస్తున్న మనం భాషను అందులోను మాతృ భాషను విస్మరించటం భావ్యం కాదన్నారు. మాతృ భాషలో ఏవరైతే పట్టు సాధిస్తారో వారు అన్ని రంగాలలోను, అన్ని భాషలలోను నిష్ణాతులవుతారని చెప్పారు. పరదేశంలో వున్నా తెలుగు వారు పరితపిస్తున్నారన్నారు. కానీ ఆ తపన ఇక్కడ ఉన్నవారిలో కొరవడిందన్నారు. భాష పై పట్టు కొరవడితే ఆత్మనూన్యతా భావన పెరగడంతో పాటూ, తత్ఫలితంగా దేనిలోనూ రాణించలేరని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. వి. నారాయణ రావు గారు అతిధిగా విచ్చేసి, మాతృ భాషను విస్మరించరాదు అన్నారు.

# PAPER CLIPPINGS

# తెలుగు భాషా వైభవం అజరామరం

పాతబస్తీ, ఫిబ్రవరి 19: తెలుగు భాషా వైభవం అజరామరమని ప్రముఖ సాహితీ వేత్త, సంగీత నవాచధాని డాక్టర్ మీగడ రామలింగస్వామి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవ వేడుకల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మన భాష - మన శ్వాస అంశంపై డాక్టర్ మీగడ రామలింగస్వామి మాట్లాడుతూ తెలుగు భాషకు సుదీర్ఘమైన చరిత్ర ఉందన్నారు. తెలుగు అక్షరాలకు ఎంతో విశిష్టత ఉందన్నారు. మాతృభాష శ్వాసగా ఉన్నవారు ఉన్నతులుగా ఎదుగుతారన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ మాతృభాషను విస్మరించరాదన్నారు. అధ్యాపకులు డాక్టర్ జేవీ చలపతిరావు, స్వాగతం పలికారు. విభాగాధిపతి ఆర్ జీతేంద్ర కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు డాక్టర్ డీ నాగరాజు, డాక్టర్ కే రామకృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



కేబీఎన్ కళాశాలలో జరిగిన మాతృభాషా దినోత్సవంలో దృశ్యాలు

**ANDHRABHOOMI**

# మాతృభాషను మరువరాదు

**వన్‌టౌన్:** మాతృభాషను మరువరాదని, మాతృభాషపై ప్రేమ సన్నగిల్లటం అందరినీ ఆందోళన పరిచే అంశమని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ మీగడ రామలింగస్వామి అన్నారు. కేబీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని కళాశాల ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. 'మన భాష – మన శ్వాస' అనే అంశంపై డాక్టర్ మీగడ రామలింగస్వామి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా వైభవం అజరామరమన్నారు. తెలుగు భాషకు సుదీర్ఘమైన చరిత్ర ఉందని, అక్షరాలకు ఎంతో విశిష్టత ఉందన్నారు. ఆంగ్ల భాష వ్యామోహంతో పరుగులు తీస్తున్న మనం భాషను అందులోనూ మాతృభాషను విస్మరించటం భావ్యం కాదన్నారు. మాతృభాషలో ఎవరైతే పట్టు సాధిస్తారో



**డాక్టర్ మీగడ రామలింగస్వామిని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ నారాయణరావు**

వారు అన్ని రంగాల్లోనూ అభ్యున్నతి సాధిస్తారన్నారు. పరదేశంలో ఉన్న తెలుగువారు మాతృభాష కోసం పరితపిస్తున్నారన్నారు. కేబీఎన్ కళాశాలకు ఎంతో పేరుప్రఖ్యాతలు ఉన్నాయని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్

సాక్షి
Wed, 20 February 2019
https://epaper.sakshi.com/c/36901092

